19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 24 జూన్ 2025 పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించా లన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## త్వరలో జిల్లాలో మరికొందరు

# ఎస్ఐల బదిలీలు...!

### -ధర్మపురికి ఇద్దరు ఎస్ఐలు...?



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 : జగిత్యాల జిల్లాలో త్వరలో పోలీస్ శాఖలోని మరికొందరు ఎస్ఐల బదిలీలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా తమకు అనుకూలురైన ఎస్ఐలను నియమించుకోవడానికి కొందరు అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవలే జగిత్యాల జిల్లాలో 9 మంది ఎస్ఎస్ఐల బదిలీలు జరుగగా, ధర్మపురి, జగిత్యాల టౌన్ లో ఇద్దరు ఎస్ఐలను భర్తీ చేయాల్సి ఉంది. ధర్మపురి ఎస్ఐ పి.ఉదయకుమార్ ను వెల్గటూర్ కు బదిలీ చేయగా, జగిత్యాల టౌన్ పని చేస్తున్న ఎస్ఐలు కిరణ్ కుమార్, పి.గీతలను బదిలీ చేయగా వారి స్థానంలో కూడా ఎవరికి పోస్టింగ్లు ఇవ్వలేదు. అలాగే జిల్లాలో ప్రోహిబిషన్ ఎస్ఐలకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ కుమార్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించగా, ధర్మపురిలో మంత్రి కార్యక్రమాలకు, క్యాంపు కార్యాలయం వద్ద బందోబస్తు స్థానిక ఎస్ఐ నిర్వహిస్తే, పోలీస్ స్టేషన్లో ప్రజల ఫిర్యాదులు, తదితర పనులకు ఆటంకం కల్గకుండా మరో ఎస్ఐను నియమించాలని పోలీస్ శాఖ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ధర్మపురిలో ఓ సీనియర్ ఎస్ఐతో పాటు ఓ ట్రైనీ ఎస్ఐకి పోస్టింగ్ ఇచ్చే అవకాశాలున్నాయి. ఇటీవల జరిగిన బదిలీల్లో బుగ్గారం

-2లో

## మాదకద్రవ్యాలను

# నిర్మూలించేది నేటితరం విద్యార్థులే

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23:** డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్ములించి, భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో జిల్లా లో ఉన్న విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కేంద్రంలో గల మానస స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్ములించేది నేటి తరం విద్యార్థులేనని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉన్నాయని, అధిక ఒత్తిడి నియంత్రణ కోసం మత్తు పదార్థాలను తీసుకోవద్దని, సన్నిహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగు వెయ్యరాదన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పెర్కొన్నారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని

- 2లో

## సర్పంచ్ పదవిపై పెదవి విరుస్తున్న రాజకీయ నాయకులు

### -బిల్లులు చెల్లించని ప్రభుత్వాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23, :** గ్రామానికి ప్రధమ పౌరుని గా ఉండేందుకు గతంలో నేనంటే నేను అని బరిలో నిలిచేవారు. ప్రస్తుతం సర్పంచ్ బరిలోకి దిగేందుకు నాయకులు ఆలోచనల పడ్డారు. ఆ సర్పంచ్ పదవిపై అణాసక్తి చూపుతున్నారు రాజకీయ నాయకులు. గత ప్రభుత్వంతోపాటు ఈ ప్రభుత్వం పనులు చేసిన బిల్లులు చెల్లిం చకపోవడంతో టిఆర్ఎస్ హయాంలో చేసిన పనులు ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు లబోదిబో అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయలు వెచ్చించి పనులు చేసిన ఇప్పటివరకు బిల్లులు బిల్లును రాకపోవడంతో గత సర్పంచులు అప్పుల కుప్పలో కురుక పోయారు. గత సర్పంచులు పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న గత అనుభవం బట్టి వెనుకంజ వేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం నామమాత్రంగానే బిల్లులు చెల్లిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మ బాబోయ్ ఈ సర్పంచ్ పదవి మాకు వద్దు అంటూ బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం అయినా కనికరించాలని తాజా మాజీ సర్పంచ్లు కమాన్ పూర్ మండలంలోని బొల్లెపల్లి శంకర్ గౌడ్ ఆకుల ఓదెలు కటకం రవీందర్ కొండ వెంకటేష్ సిలారపు అనిత, తాటికొండ శంకర్, నీలం సరిత, ప్రభుత్వాన్ని వేడు కుంటున్నా రు. గతంలో సర్పంచిగా చేసిన చాలా మంది మాజీ సర్పంచులు కూలి నాలి చేసుకుంటూ అలాగే కొన్నిచోట్ల వేరే వేరే పనులు చేసుకొని జీవిస్తున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని, మత్తు పదార్థాలను ఆరికట్టేందుకు ప్రజలు.యువత, విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల పాటు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని ఆరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని, యువతలో మానసిక ధైర్యం పెంపోందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. 'జాగ్రత్త మాదకద్రవ్యాలు మీ జీవితాన్ని నాశనం చేస్తాయి.. డ్రగ్స్కు నో చెప్పండి' అనే పోస్టర్లను కలెక్టర్, ఎస్పీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు, డిఎస్పీ రఘుచందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరీఫ్ అలీ ఖాన్, కరుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్లలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

-సీఐ సురేష్ బాబు కీలక సందేశం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జూన్,23 :** కొరుట్ల పట్టణంలోని పీఆర్‌బీయం జూనియర్ కళాశాలలో కొరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన నష్టాలు చట్టపరమైన శిక్షల గురించి వివరించారు.డ్రగ్స్ వాడకం మానవ జీవితాలను ఎలాంటి విధ్వంసానికి గురిచేస్తుందో స్పష్టంగా వివరించడంతో పాటు, కొరుట్ల పట్టణాన్ని డ్రగ్స్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం, కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, కానిస్టేబుళ్లు విజయ్, సందీప్, రాజేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 23 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన దుంపేట మల్లయ్యకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.14వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకులు గుడిసె జితేందర్ యాదవ్ లబ్దిదారుడికి అందించారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి లబ్దిదారుడు మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి పుస్తకాలు అందజేత.



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23. మరణానంతరం జీవితం అనే పుస్తకాన్ని జమాత్ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ నిజమే అయితే నీ కుటుంబానికి అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, సదాషయ ఫౌండేషన్, నేత్ర దాన గోష్కిక రోహిత్ సంస్మరణ సభ లో ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ మాట్లాడ తు అల్లాహ్ తరఫు నుండి తొలగింపబడే అవకాశం ఏ మాత్రం లేనటువంటి ఆ రోజు రాక మునుపే, మీరు మీ ప్రభువు మాటను స్వీకరించండి. (ఖుర్ఆన్ 42:47)మరణానంతర జీవితం అనే పుస్తకం బహుమతి గా అందించారు , కుటుంబ సభ్యులు, చదవడం వలన శాంతి లభిస్తుందని అన్నారు

### త్వరలో జిల్లాలో మరికొందరు

# ఎస్ఐల బదిలీలు...!

**మొదటి పేజీ తరువాయి....**ఎస్ఐ వేములపల్లికి బదిలీ కాగా సదరు ఎస్ఐని స్థానిక సంస్థల ఎన్నికల వరకు బుగ్గారంలోనే కొనసాగించేలా స్థానిక నాయకులు మంత్రిని కోరినట్లు తెలిసింది. జగిత్యాల జిల్లాలో గొల్లపల్లి, ధర్మపురిల్లో ఇటీవలే జరిగిన బదిలీల్లో ఎస్ఐలకు స్థానచలనం కల్పించగా వారికి మళ్లీ పాత స్థానాల్లో పోస్టింగ్లు ఇవ్వనున్నట్లు సమాచారం. అలాగే త్వరలోనే జగిత్యాల రూరల్, రాయికల్ ఎస్ఐల బదిలీలు జరగనున్నట్లు తెలిసింది.

### మాదకద్రవ్యాలను

# నిర్మూలించేది నేటితరం విద్యార్థులే

**మొదటి పేజీ తరువాయి....** సూచించారు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యల వినియోగం వల్ల కలిగే అనర్థలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తాము డ్రగ్స్ తీసుకోము,బంధుమిత్రులు ,చుట్టుపక్కల వారు ,స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు,స్కూల్ ప్రిన్సిపల్ రజిత, పాల్గొన్నారు.

# శీను బాబుకు హన్మకొండ కాటారంలలో ఘన స్వాగతం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23.** ఇటీవల రాష్ట్ర పిసిసి లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ దుద్దిళ్ల శీను బాబుకు హనుమకొండ మరియు కాటారంలలో కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.హన్మకొండ లోని మడికొండ లో టి పి సి సి ప్రధాన కార్య దర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి ఘన స్వాగ తం పలికిన కాంగ్రెస్ నాయకులు, యూ త్ కాంగ్రెస్ నాయకులు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా బ్రహ్మరథం పట్టా రు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై, మొద టిసారిగా మంథని నియోజకవర్గం (కాటారం సబ్ డివిజన్) కి వెళుతున్న దుద్దిళ్ళ శ్రీను బాబు కి మడికొండ లో వర్ధన్నపేట నియోజకవర్గ జంగా రాఘవ రెడ్డి అభిమానులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా సన్మాని చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై, మొదటిసారిగా మంథని నియోజక వర్గం (కాటారం సబ్ డివిజన్) కి వెళుతున్న దుద్దిళ్ళ శ్రీను బాబు కి బాలసముద్రం లో చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తరుణ్ రెడ్డి, సీఈవో సూర్య ప్రకాష్ మరియు చక్రవర్తి హాస్పిటల్ యాజ మాన్యం మరియు సిబ్బంది తదితరులు ఘన స్వాగతం పలికారు. అలాగే కాటారంలో అడుగడు గున కార్యకర్తలు పూల వర్షం కురిపిం చారు. శ్రీధర్ బాబు జిందాబాద్ శీను బాబు జిందాబాద్ కాంగ్రెస్ జిందా బాద్ అని నినాదాలతో మార్మోగిపో యింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన పీసీసీ పైకమానుకు శీను బాబు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేయడము తమ ధ్యేయమని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముఖ్యభూమిగా వహిస్తానని శీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..**

**-నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం..**

**-అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23.**పెద్దపల్లి మండలం పెద్దకల్వల మరియు పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రోజున రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు మన ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. గత రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్కూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో 28 కోట్ల ఉపాధి పనులు

**-సామాజిక ఆడిట్‌లో ఏపిడీ మదన్మోహన్**

**జగిత్యాల ప్రతినిధి జూన్ (23) :** జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలంలో కోట్ల రూపాయల ఉపాధిహామీ పథకంలో పనులు జరిగాయని డీఆర్డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మధన్మోహన్ చెప్పారు. సోమవారం బుగ్గారం మండల కేంద్రంలో నాలుగవ విడత సామాజిక తనిఖీ సభను అధికారులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏప్రిల్, 2024 నుండి మర్చి 2025



వరకు బుగ్గారం మండలంలోనీ అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరిగిన అన్ని పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ నిర్వహిం చామని మదన్మోహన్ తెలిపారు. ఇట్టి సామాజిక తనిఖీలు మొత్తం పనుల వ్యయం 28.92కోట్లు కాగా మెటీరియల్ పేమెంట్ 96.72 లక్షలు,వేజ్ పేమెంట్ 27. 96 కోట్ల రూపాయలనీ ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి,అసిస్టెంట్ డివివో దేవేందర్ రెడ్డి,ఎస్ఆర్పి తిరుపతి ,ఎంపీడీవో అఫ్జల్‌మియా,ఏపీవో సృజన్, పిఆర్ ఏఈ మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శులు,టి ఏ లు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ,మేట్లు, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-మెట్‌పల్లి సీఐ వి అనిల్ కుమార్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (23) :** యువత చెడు వ్యసానలకు దురంగా ఉండాలని మెట్ పల్లి సీఐ వి అనిల్ కుమార్అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ పైన అవగాహన సదస్సు



నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తుకి అలవాటు పడి విలువైన భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని, చెడు అలవాట్లకి, చెడు అలావాట్లు ఉన్న స్నేహితులకి దగ్గర అవ్వకుండా విద్యార్థులందరూ ఇప్పటినుండే మంచి క్రమశిక్షణతో చదువుతూ భవిష్యత్తులో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కార్ రెడ్డి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (23) :** అరుహులైన వారందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ల ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో మంజూరు చేస్తుదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కార్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, కోరుట్ల నియోజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సహకారం తో మంజూరు అయిన లబ్దిదారుల ఇళ్ళు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు దిశగా పనిచేస్తుంద న్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం త్వరగా చేసుకుని ప్రభుత్వ ఆదేశానుసారంగా డబ్బులను నేరుగా కాతలోకీ పొందాలని సూచిం



చారు. పంచాయతీ కార్యదర్శి సరిత, నాయకులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, పెద్ద ముత్తన్న, గడ్డం రాజరెడ్డి ,బద్దం వెంకటరెడ్డి లబ్దిదారులు పాల్గొన్నారు.

# 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

**-మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**
**-డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్**

**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (23):** జగిత్యాల పట్టణ కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా భువనేశ్వర్



మాట్లాడుతూ... దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7,8 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్,ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీనారాయణ, , మోతే గంగ భవాని, బుధవ్వ,జువ్వ అనురాధ,కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి. స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతా

**-సారంగాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గీతా**



**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (23):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎస్సై గా బదిలీపై వచ్చిన పాకాల గీతా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో 8మంది ఎస్సై లు బదిలీ కాగా జగిత్యాల- 2 ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి. గీతారెడ్డి సారంగాపూర్ కు బదిలీ అయ్యారు. దాంతో ఆమే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై గీతా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడుతానని చెప్పారు. యువత చెడు అలవాట్లకు పోయి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్సై గీతా సూచించారు.

## ఇబ్రహింపట్నంలో ప్రజావాణి కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని తహసీల్ కార్యలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలుశాఖల కు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్, రెవెన్యూ సీనియర్అసీ మంగ్యనాయక్, ఎపియం శంకర్,అంగన్వాడీ సుపర్ వైజర్ శోభరాణి, కంప్యూటర్ అపరేటర్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు భూమిపూజలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్, పకికొండపూర్, యమాపూర్ వేములకుర్తి, కోమటి కొండాపూర్ ,డబ్బా గ్రామలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కమిటీ ,పంచాయతీ కార్యదర్శిలు,ప్రత్యేక అదికారులు కలిసి సోమవారం లబ్దిదారులతో భుమి పుజా చేశారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను కలిసిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 23 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రి అడ్లూరి శాలువాతో సన్మానించి మొక్కను అందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయం గా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చివస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహ రించడంతో పాటు సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 61 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణం లోని 32వ వార్డులో రూ.13లక్షల నిర్మిస్తున్న డ్రైనేజి స్లాబ్ పనులకు స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేశారు. అనంతరం పట్టణంలోని 8వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు లేఅవుట్ ప్రకారం ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని, పట్టణాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి 70 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించాలని కేంద్ర మంత్రులను కలిసి విన్నవిం చినట్లు తెలిపారు. పట్టణంలో జరుగు తున్న అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూ షణం, నాయకులు గోలి శ్రీనివాస్, ఆడువాల లక్ష్మణ్, కొరే గంగమల్లు, మల్లవ్వ తిరుమలయ్య, డిఈ నాగేశ్వర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో**
**-నియోజకవర్గాన్ని మరింతా అభివృద్ధి చేస్తా**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :**

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజక వర్గాన్ని మరింతా అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పోన్నాల గార్డెన్లో జగిత్యాల పట్టణ, అర్బన్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ పట్టణంలో నాణ్యతతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పట్టణంలోని మోతె చెరువు అభివృద్ధి రూ.3.50 కోట్లు, కండ్లపల్లి చెరువుకు రూ.3కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, జగిత్యాల-తిప్పన్నపేట బ్లాక్టాప్‌రోడ్డుకు రూ. 10కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని, డబుల్ బెడ్రూం ఇండ్లకు మౌళిక వసతుల కల్పన చేస్తున్నామని, జగిత్యాల ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, తహసీల్దార్ రామ్మోహన్, నాయకులు గోలి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, ఆడువాల లక్ష్మణ్, బాలె శంకర్, మహేష్, గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి, దుమాల రాజ్ కుమార్, శంకర్, భిక్షపతి, ఫెరోజ్, ప్రభాకర్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా బలిదాన్ దివస్



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 23 :** ధర్మపురి బీజేపీ మండల ,పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వేరు వేరుగా డాక్టర్ శ్యాం ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, మొక్కలు నాటారు. పలువురు ఆయన సేవలు కొనియా డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ జిల్లా నాయ కులు పిల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టణ తిరుమందాస్ సత్యనారాయణ, మండల ఇంచార్జ్ ఒగెటి అంజన్న, సీనియర్ నాయకులు బెజ్జారపు లవన్, పల్లేర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, కెమెర ప్రభాకర్, జిల్లా వినోద్, అల్లం రాజేశం, ఎద్ల రాజేశం, ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, బాకీ అనిల్, కార్యదర్శి తాగూర్ రాకేష్, కోశాధికారి సంగి రాజేష్, దీవిటి శ్రీధర్, నరసయ్య, కాశెట్టి శివ సాయి, కాసెట్టి హరీష్, బండారి గణేష్, బొల్లారపు ఈశ్వర్, కలకోట రాజు, బాదినేని ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేట పిఎచ్‌సీఐలో టిబి ముక్త్ భారత్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంఅంబారిపేట పి ఎచ్ సి సెంటర్లో సోమవారం టీబి ముక్త్ భారత్ ఇంటిగ్రేటెడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ హాజరై ప్రారంభిం చారు. కార్యక్రమంలో టీబి, లెప్రసీ, హెచ్ఐవిహైపర్ టెన్షన్, డయాబెటిస్‌లకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు, నమూనాలు సేకరించి మందులిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ పి.లవకుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్ మనోరమ, ఏఎన్ఎం బుచ్చమ్మ, విజయలక్ష్మి (ఎస్ టి ఎల్ ఎస్) మన్మోహన్ హెల్త్ అసిస్టెంట్ శీను ఆశాలు విజయ, లక్ష్మీ, ఎస్ లక్ష్మి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం... పేదవారి ఇంటి కలకు శ్రీకారం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జూన్ 23 :** రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేదవారి ఇంటి కల నెరవేర్చే ఉద్దేశంతో "ఇందిరమ్మ ఇల్లు" పథకం ప్రారంభించబడిందనీ ఇందులో భాగంగా 30వ వార్డులో సభ్యుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం శుభారంభంగా ముగ్గు వేయడం జరిగింది. ఈ ఇల్లు మంజూరులో ప్రత్యేకంగా తోడ్పడిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణ రావు, తిరుమల గంగాధర్‌కి నా తరపున లబ్ధిదారుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యం.ఎ.నయీం, 30వ వార్డు ఇన్‌చార్జ ఎంబేరి సత్యనారాయణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వార్డు ఆఫీసర్ మహమూద్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెగ్యాంలో శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చేగ్యాం గ్రామంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మండల బిజెపి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరేంద్రమోడీ 11సంవత్సరాల ప్రధానమంత్రి పదవీ కాలం పూర్తి చేసుకోవడంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 11మొక్కలు నాటడం నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీఅధ్యక్షుడు గోపతి జనార్ధన్, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి సత్తన్న, దశముఖి శివన్న, శ్యాంసుందర్, కూనారపు సతీష్, తిరుపతి రెడ్డి, కూనారపు లక్షన్న, మునిమడుగుల భూమేష్, జక్కుల మహేష్, దుప్పటి కిరణ్ కుమార్, రామగిరి రాజు, చల్ల శ్రీనివాస్, పాండు, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూరల్ ఫీడర్ నుండి ఎక్స్ప్రెస్ ఫీడర్‌కు మార్పు

**-24 గంటల విద్యుత్ సరఫరా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 23 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలోని బాల సంతుల వడ్డెర,ఉప్పరి,ఎరుకలకుల స్తుల కాలనీలో ఎన్నో ఏళ్ల నుండి ఏర్పడినలో వోల్టేజీ సమస్యను తీర్చడం కోసం రూరల్ ఫీటర్ నుండి ఎక్స్ప్రెస్ ఫీడర్‌కు 24 గంటల విద్యుత్తు సరఫరాకు మార్చి నట్లు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహారి తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలోని ఉప్పర ఎరుకల బాలసంతుల వడ్డెర కులస్తుల కాలనీలో సోమవారం విద్యుత్తు స్తంభాల ను ఏర్పాటు చేయడానికి సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహారి ఏఎంసి చైర్మన్ సాబేరాబేగంలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భం గా సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి మాట్లాడుతూ ఉప్పరి ఎరుకల బాల సంతుల వడ్డెర కులస్తులు కాలనీలో ఎన్నో ఏళ్ల నుండి విద్యుత్తు,లో ఓల్టేజీ సమస్యలతో బాధపడుతున్నారు.ఈ విషయాన్ని పలుసార్లు తమ దృష్టికి వారు తీసుకురాగా సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,సెస్ఎండి గార్లతో మాట్లాడి నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో కూడిన విద్యుత్తు స్తంభాల ఏర్పాటు పనిని సిరిసిల్ల సెస్ సమస్థ ద్వారా చేపట్టినట్లు ఆయన తెలిపారు. రూరల్ ఫీడర్ నుంచి ఎక్స్ప్రెస్ ఫీడర్ కు మార్చుడం వల్ల ఈ కాలనీ ప్రజలకు 24 గంటల కరెంటు సౌకర్యంతో పాటు లో వోల్టేజి సమస్య తీరుతుందన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెస్ ఏఈ పృథ్వీధర్ గౌడ్,లైన్‌మేన్ ప్రవీణ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్‌బాయి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి,డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమ్మాటి రాజు, రైతులు నిమ్మ మల్లారెడ్డి,హెల్పర్ ఏర్పుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప దేశభక్తి గల నాయకుడు డా.శ్యామప్రసాద్ ముఖర్జీ

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 23 :** భారతీయ జనతా పార్టీ వీణవంక ఆధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యం లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా చిత్ర పటానికి నివాళులర్పించి 11 మొక్కలు నాటారు.గొప్ప దేశభక్తి, దూర దృష్టిగల నాయకుడు, విద్యవేత్త జాతీయ వాది. శ్యామ ప్రసాద్ ముఖర్జీగల్ ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ దో నిసాన్ నహి చలేగా నహి చలేగా అంటూ జమ్ము కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేయడం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయ కులు అని కొనియాడారు.వారు తన జీవితాన్ని సిద్ధాంతానికి కట్టుబడి అంకితం ఇచ్చారు.బాష,కులం మతం ఏదైనా సరే భారతీయులందరూ ఉమ్మడి సంస్కృతికి వారసులన్నారు.వారి ఆలోచనలో ముందుకు తీసుకెళ్లే మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు నూతన విద్యా విధానం అమలు చేసిందన్నారు. దేశంలో సామాజిక న్యాయం అవసర మని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకునే వారని వారి ఆలోచనకు అనుగుణంగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ సబ్ కా విశ్వాస్ అనే న మంత్రాన్ని అనుసరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సీహెచ్ నరసింహారాజు,మడికొండ వెంకటేష్, దామోదర్,బూత్ అధ్యక్షులు కంకల సంతోష్,మోటం శ్రీనివాస్,కడమంచి యాదగిరి, దాసారపు అశోక్, దేవాల రెడ్డి అభిలాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ ఏఎంసీ చైర్మన్


**-తీరనున్న లోఓల్టేజీ సమస్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 23 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలో అగ్రికల్చర్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఎల్లారెడ్డిపేట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరబేగంలు బ్రేకర్ ఆన్ చేసి సోమవారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహారి మాట్లాడుతూ ఈ ట్రాన్స్ఫర్ వలన రైతులకు లోఓల్టేజీ సమస్య తీరనుందన్నారు.ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ద్వారా ఎల్లమ్మ గుడి వెనుక గల 18వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా అవుతుందని,ప్రస్తుతం 63 కెవి విద్యుత్ ఓల్టేజీ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే 100 కెవి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెస్ ఏఈ పృథ్వీధర్ గౌడ్, లైన్ మేన్ ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయి,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి,గంట బుచ్చా గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దోమ్మాటి రాజు, రైతులు నిమ్మ మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సూర భాస్కర్ ఎల్లవేణి లింగం, దండు రవి ఎండి అబ్దుల్, దొమ్మాటి దేవయ్య హెల్పర్ ఏర్పుల సతీష్ పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే నాగరాజును కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్

**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూన్ 23 :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ను సోమవారం రోజున హనుమకొండ లోని ఎమ్మెల్యే గృహములో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించుటకు కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## బేస్ మీట్ లెవల్‌కు చేరుకున్న ఇందిరమ్మ ఇల్లు

**-ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 23 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో 10 ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవల్ కు చేరుకున్నాయని ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం తెలిపారు.ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగంఇన్చార్జి అధికారి ఎంపీడీవో సత్తయ్య ఈవో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ నగర్‌లో బేస్మెంట్ వరకు నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్ళను సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు లబ్ధిదారులను ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న మేస్త్రి లేబర్ లను అభినందించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు బిల్లులు ఇప్పిస్తామని సాబేర బేగం,ఎంపీడీవో సత్తయ్య హామీ ఇచ్చారు. నారాయణపురం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను 37 మందిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అందులో 35 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి నిర్మాణం పనులు చేపట్టారని సాభేర భేగం తెలిపారు.త్వరితగతిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలని ఆమె లబ్ధిదారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండా డి రామ్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి,గుర్రపు రాములు,మిండే శ్రీనివాస్‌యాదవ్ అంతేర్పుల గోపాల్, గంట బుచ్చాగౌడ్, సిరిపురం మహేందర్, దొమ్మాటి రాజు నిమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత వీవీ గిరి, సంజయ్ గాంధీలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 23 :** భారత మాజీ రాష్ట్రపతి వరాహగిరి వెంకటగిరి గిరి, దివంగత జాతీయ కాంగ్రెస్ నేత దివంగత నేత సంజయ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి తదితరులు దివంగత నేతలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి వీవీగిరి దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా సమర్థవంతంగా పని చేశారన్నారు. బ్యాంకుల జాతీయాకరణలో వీవీగిరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వివిధ హెూదాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే విధానాలు,చర్యలను నిరసిస్తూ పదవులకు రాజీనామా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు.మరో జాతీయ నేత దివంగత సంజయ్ గాంధీ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అని పేర్కొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 23 :** మండలంలోని మొగిలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 25మంది నిరుపేద విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన లైఫ్ కేర్ మెడికల్ నిర్వహకులు, స్వచ్ఛంద సేవకుడు తోకల రాజు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గంగుల శ్రీనివాస్, పిట్ల సాయిరాం, గంగుల జగదీశ్వర్, అనిల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై మాజీ మంత్రి కొప్పుల వ్యాఖ్యలు దురదృష్టకరం

**-అరాచక శక్తుల ఆగడాలను అడ్డుకుంటే పోలీసులపై అవినీతి ముద్ర వేస్తారా?**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** లంచం తీసుకోకుంటే పోలీసులకు నడవదని, పోలీసులేమీ శుద్ధపూసలు కాదని, తెల్లారి లేస్తే బల్లకింద చెయ్యి పెట్టకుండా వారికి నడవదని,మనం వాళ్లకు భయపడాల్నా, వాళ్ళు మనకు భయ పడాల్నా తేల్చదని, సమాజంలో జరుగుతున్న దందాలపై తమ నాయకులు దృష్టి పెడితే ఒక్క పోలీసు విధుల్లో ఉండరని బెదిరింపు ధోరణిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ పోలీసు అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు వై.గోపిరెడ్డి అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ దందాలను అరికట్టడంలో, అవినీతి ను కట్టడిచేయడంలో,శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు అంకిత భావంతో పనిచేస్తు న్నారు.ఆ క్రమంలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు.తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేశారని, ప్రజలకు అండగా నిలబడడంలో పోలీసు వ్యవస్థ ఎన్నడూ వెనకడుగు వేయదన్నారు. అదే సమయంలో ఎవరి బెదిరింపులకూ పోలీసు వ్యవస్థ భయపడదని, గత ప్రభుత్వంలో పనిచేసిన పోలీసులమే కదా, భారత దేశంలోనే అత్యంత సమర్థులైన పోలీసులు అని ఆయనే చెప్పారని, వారి అధికారం పోగానే పోలీసులను అవినీతి పరులుగా ముద్రలు వేయడం సబబేనా అని ప్రశ్నించారు.ఈ వ్యాఖ్యలు కొప్పుల రెండు నాల్కల ధోరణిని బయట పెడుతున్నాయని, పోలీసులను తప్పు పడుతున్న కొప్పుల ప్రజాస్వామిక ఆలోచనలను అనుమానించాల్సి వస్తుందని, పోలీసులపై, వారి కుటుంబ సభ్యులపై వేసిన ముద్ర అమానవీయమైనదన్నారు.అవినీతి పరులు ఎవరైనా ఉంటే నిర్భయంతరంగా ఫిర్యాదు చేయవచ్చని,అవకాశవాద రాజకీయాలకు పోలీసులను బాధ్యులను చేయవద్దని, కొప్పుల తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# కోటిలింగాలలో జాలరికి బ్రిటీష్ కాలం నాటి నాణాలు లభ్యం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్రపుటల్లో కెక్కిన విషయం తెలిసిందే, అయితే ఇక్కడి గోదావరి తీరంలో చేపల వేటకు వెళ్లిన ఓ జాలరికి 1911 సంవత్సరానికి చెందిన బ్రిటీష్ కాలం నాటి విక్టోరియా పేరున్న, గుర్రంపై సవారి చేస్తున్న చిహ్నం గల నాణాలు లభ్యమైన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఎలా,ఎప్పుడులభ్యమయ్యాయి అనే విషయంలో స్పష్టత లేదు. ఈ నాణాలు లభయమైన కొన్ని రోజుల తరువాత వాట్సప్ గ్రూప్ లో పెట్టడం ద్వారా విషయం తెలిసింది. కోటిలింగా లలో శాతవాహనుల కాలం నాటి నాణాలు అప్పుడప్పుడు వ్యవసాయదారులకు లభిస్తూ ఉంటాయి. కాని బ్రిటీష్ కాలం నాటి నాణాలు ఎప్పుడు లభ్యమైన పరిస్థితి లేదు. అయితే వెల్గటూర్ సమీపంలో పెద్దవాగుపై కాళేశ్వరం లింక్ 2 ప్రాజెక్టు నిర్మిస్తుండడంతో అక్కడ మట్టిని మేఘా కంపెనీ వారు త్రవ్వడం అట్టి మట్టిని కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంముందుకు గురికాకుండా గోదావరి బేసిన్ లో కరకట్ట గా పోయడం జరిగింది.ఈ మట్టి లోనే బ్రిటీష్ కాలంనాటినాణాలు దొరికినట్లు బావిస్తున్నారు. ఏదీ ఏమైనా చారిత్రక ప్రదేశమైన కోటిలింగాలలో పురాతన నాణాలు లభ్యం కావడంతో సంబంధిత అధికారులు వాటిపై విచారణ జరిపి, పరిశీలించి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉంది.కాని అలాంటిది జరగక పోవడం,తమకేమి పట్టనట్లు వ్యవహరించడం విచారకరం. తెలంగాణా రాష్ట్రానికే తలమాని క మైన శాతవాహన చారిత్రక ప్రదేశం, శాతవాహనులరాజదాని కోటిలింగాల పట్ల ప్రభుత్వం అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమని పలువురు చరిత్రకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డ్రగ్స్ ,గంజా, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి

**- గాంజా నివారణ కు ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 23 :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు గవర్నమెంట్ కాలేజీ లో మెట్పల్లి సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో డ్రగ్స్ , క్రైమ్, ర్యాగింగ్, సైబర్ అబ్యూజ్ అండ్ మిస్యూజ్ అనే అంశాలపై అవగా హణ కార్యక్రమం నిర్వహించారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు.మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాధించింది ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని చెడు అలవాట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా



జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టుదలతో ఉన్నత స్థాయి అధిరోహించాలని, ఆ క్రమంలో తప్పుదారులు పట్టకుండా, తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో కష్టపడి సొంత కాళ్ళ పై నిలబడాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జూనియర్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు ని ఏర్పాటు చేయడం జరిగింది.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23 :** సింగరేణి సంస్థ వారి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని,ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ, రామగుండం-3ఏరియా ఎస్వోటు జియం యం.రామ్మోహన్ అన్నారు.



సోమవారం స్థానిక స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించనున్న ఉచిత సోలార్ టెక్నీషియన్ శిక్షణా తరగతులను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ, రామగుండం-3 ఏరియా ఎస్వోటు జియం యం.రామ్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.టి.సి మేనేజర్ సుజీత్, డివిఎ్స్ఇ శ్రీనివాస్, శిక్షకులు తేజావత్ అశోక్ పాల్గొన్నారు.

# వెల్గటూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల అందజేత




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశా ల మేరకు 21మంది లబ్ధిదారుల కు ఏఎంసీ చైర్ పర్సన్ గుండాటి గోపికజితేందర్ రెడ్డి , ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు చేతులమీదుగా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్ జూపాక ప్రవీణ్, జిల్లా జనరల్ సెక్రటరీ గంధ్ర శ్రీకాంత్ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదారి రమేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండెల ఉదయ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయిన లబ్ధిదారులు రాష్ట్ర మంత్రివ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపా రు.

# నిరుపేద విద్యార్థిని చదువుకు భరోసా



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 23 :** బీర్ పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని గుండ నందిని బాసర లో ఇంటిగ్రేటెడ్ బిటెక్ 2వ సంవత్సరం చదువుతోంది.ఆమెకు తల్లిదండ్రులు ఇద్దరు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని స్థితిలో ఉండగా తన బీర్ పూర్ పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పరిస్థితిని స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా. గొల్లపల్లి గణేశ్ దృష్టికి తీసుకురాగా అమ్మాయిని స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం ద్వారా దత్తత తీసుకోగా ధర్మపురికి చెందిన ఎన్నారైలు కొరిడే ఈశ్వర్, కోరిడే సాయి విద్యార్థి చదువుకు అయ్యే ఖర్చులు సంవత్సరానికి 15 వేల చొప్పున (5 సంవత్సరాలు) చెల్లించడానికి ముందుకు వచ్చారు. మొదటి సంవత్సరం ఖర్చులు రూ. 15 వేలు సోమవారం అమ్మాయికి మండల విద్యాధికారి సీతాలక్ష్మి చేతుల మీదుగా అందజేసారు.దాతలకు సంస్థ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాప్ కన్వీనర్ డా. గొల్లపెల్లి గణేశ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, బీర్పూర్ ఫిజికల్ డైరెక్టర్ మంజుల ధరణి, జిహెచ్ఎస్ ధర్మపురి ఉపాధ్యాయబృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 23 :** మెట్ పల్లి పట్టణంలోని డిడి నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు 35 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ ఇతర సామాగ్రి అందజేసారు. ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మెట్ పల్లికి చెందిన ప్రముఖ వైద్యులు డా గంగాసాగర్, డా రమేష్ రెడ్డి, డా రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సుర్ని శ్రీనివాస్ గౌడ్, సభ్యులు నరేష్, రవి తేజ, సునీల్ చింటూ, సతీష్ లు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల మోడీ సర్కార్ పాలనలో క్రమశిక్షణ,

# సుపరిపాలనతో అభివృద్ధికి కొత్త నిర్వచనం

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 23 :** భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలనుపురస్కరిం చుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి,మొక్కలు నాటారు.ఇట్టి కార్యక్ర మంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం,సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేం దుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొని యాడారు.దేశ రాజకీయాలు, విధానా లు,జాతి ప్రయోజనాలు,విద్య, సాంస్కృ తిక,జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు.శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు.గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అను



సరించి అన్ని మతాలు,కులాల ప్రజల హక్కుల ను సాధించడానికి, కాపాడడా నికి బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, ముక్కలుగా కనిపించని గొప్ప భారతదేశాన్ని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని,బిజెపి మోడీ ప్రభుత్వం ఆయన చూపిన బాటలోనే కొనసాగుతుందని తెలిపారు.

## ఒక మార్పు... అభివృద్ధి మలుపు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 23 :** ఒక మార్పు... అభివృద్ధి మలుపు అని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ అన్నారు. సోమవారం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో మంచినీటి క్లోరినేషన్ శాతాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో తాగునీటి శుద్ధి ఎంతో కీలకమని,దీనికి కోసం మున్సిపల్ శాఖ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, సిబ్బంది నర్సయ్య, అశోక్, నరేష్, ధర్మేందర్ చారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 23 :** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన నల్ల కనకమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించి మృతికి గల కారణాలు మృతుని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చాన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు వారి వెంట సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, ఇల్లంద కుంట దేవస్థానం ధర్మకర్త డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,సిద్దపల్లి మహిపాల్ రెడ్డి,జడల శ్రీకాంత్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, జగన్ రెడ్డి, హరీష్ రెడ్డి, తదితరులు పాలుగోన్నారు.

## దాతల కోసం ఎదురుచూపు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చేసిన మేడగోని శ్రీనివాస్(లడ్డు)S/O నర్సయ్య వయసు-30 , వృత్తిరీత్యా (ఆర్జీ టు ఏరియా లోనీ ఓసిపీ త్రి లో కాంట్రాక్ట్ డ్రైవర్ ) పనికి వెళు తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్ల బైక్ మీద నుండి క్రిందపడి తల పగిలి బ్రెయిన్ కి పెద్దగా గాయం కావడం వలన హైదరాబాద్ లోని వెల్నెస్ అమీర్ పేట హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది బ్రెయిన్ సర్జరీ జరుగుతుంది దానికి దాదాపు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది.వీరి దగ్గర అంత స్తోమత లేదు నిరుపేద కుటుంబం.దయగల దాతలు మీకు తోచినంత సహాయం ఫోన్ పే:9390169680, 9963803282 చేసి శ్రీనివాస్ గౌడ్ ని బ్రతికించగలరని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

## డిఏపి దుక్కి మందుకు పోతే ఎఫ్ 20 అంట గట్టిన గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు



### -లబోదిబోమంటున్నా రైతులు పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 23 :** వరి పంట పండిస్తున్న రైతు డిఏపి దుక్కి మందు కావాలని పోతే ఎఫ్ 20 మందు అంటగట్టిన గ్రోమోర్ సెంటర్ నిర్వాహకుల నిర్వా హాకాన్ని చూసి రైతులు లబోదిబో మం టున్నారు.ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకున్న పట్టిం చుకున్న పాపాన పోలేదు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సాధు నరసింహారెడ్డి అనే వరి పంట సాగు చేస్తున్న రైతు దిగుబడి రావాలనే ఆరాటంతో డిఏపి దుక్కిమందు 12 బస్తాలు కావాలని సోమవారం రోజు గ్రోమోర్ సెంటర్కు వెళ్ళాడు.గ్రోమోర్ సెంటర్ కంపెనీ రూల్స్ ప్రకారంగా దుక్కిమందుకు సంబంధించిన 40 కిలోల బస్తా ఎఫ్ 20 మందు బ్యాగు తీసుకుంటేనే డిఏపి బ్యాగు ఇవ్వడం జరుగుతుందని 8 డిఏపి బస్తాలకు నాలుగు ఎఫ్ 20 బస్తా లు అంటగట్టగా గత్యంతరం లేక సాదు నరసింహారెడ్డి కొనుగోలు చేశాడు.అదే విదంగా ఏఎంసి డైరెక్టర్ గుళ్ళపెళ్ళి లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మద్దుల శ్రీ పాల్ రెడ్డి, అక్కపెళ్ళి గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం కోనుగోళు చేయడానికి వెళ్ళగా అదే ఆంక్షాలు విదించారు.ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖ అధికారులు పట్టుంచు కోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది.మండల వ్యవ సాయశాఖ అధికారిని వివరణ కోసం పోన్‌చేయగా స్పందించలేదు.గ్రోమోర్ సెంటర్ నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారుకోరుతున్నారు.

## పురుగుల మందు సేవించి వృద్ధుడి మృతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొ డిశలపేట గ్రామానికి చెందినగంగాధరి కొమురయ్య 70,అనే వృద్ధుడు సోమవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు.గత 6 సంవత్సరాల నుండి మృతుడుకడుపు నొప్పి, హై బి పి తో బాధపడు తూ మందులు వాడుతున్నాడని, వ్యాధులు తగ్గకపోవడం తో జీవితం పై విరక్తి చెంది ఆత్మహ త్యకు పాల్పడి ఉంటాడని మృతుని భార్య గంగాధరి లాస్మవ్వ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## టిబి, లెప్రసి వ్యాధులపై అవగాహన



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 23 :** ఎండపల్లి మండలంలోని అంబారీపేట గ్రామంలో టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రోగులకు సోమవారం ఇంటిగ్రేటెడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి, లెప్రసి, హెచ్ఐవి, హైపర్ టెన్షన్, డయాబెటిస్ వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ గుండాటి గోపిక జితేందర్, జిల్లా ఉపవైద్యాధికారి డా. శ్రీనివాస్, మండల వైద్యాధికారి లవకుమార్, సూపర్వైజర్లు శ్రీనివాస్, మనోరమ, సిబ్బంది బుచ్చమ్మ, విజయలక్ష్మి, మన్మోహన్, శ్రీను, విజయలక్ష్మి, రాజేశ్వర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రణవ్..



**చురకలు విలేఖరి హుజురాబాద్ 23 :** సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నిరుపేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత సాయం అందిం చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

**-డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి: గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్**

**-మొక్కలు నాటిన సెక్రెట్ హార్ట్ స్కూల్ విద్యార్థులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23 :** విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ సూచించారు.సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా అనే నినాదం తో గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్రెడ్ హార్ట్ స్కూల్లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోపిగా ఉంచబడుతుందన్నారు. ఎసిపి, సీఐ, ఎస్సైలు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రమేష్, భూమేష్, పోలీస్ సిబ్బంది, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సంక్షేమ పాఠశాలలో


# మిగిలిన సీట్లు కేటాయించండి



**-మంత్రికి వినతి పత్రం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రాతినిధ్యం**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) జూన్ 23 :** రామగుండం నియోజకవర్గానికి చెందిన అర్హులైన విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివేందుకు అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నేడు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలసి, మిగిలిన సీట్ల కేటాయింపుపై ప్రాతినిధ్యం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ: "రామగుండం నియోజకవర్గంలోని అనేక మంది విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చేరేందుకు ఆసక్తిని చూపుతున్నారు. అయితే ఇంకా కొన్ని సీట్లు కేటాయించకపోవడం వల్ల విద్యార్థులు అవకాశాల నుంచి దూరంగా నిలిచే ప్రమాదం ఉంది. అందువల్ల, మిగిలిన సీట్లను అత్యవసరంగా రామగుండం విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.సంబంధిత అధికారులను ఆదేశించి మిగిలిన సీట్లను త్వరితగతిన కేటాయించే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# సింగరేణి కళాశాలలో విద్యార్థినులకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23 :** సింగరేణి విద్యాసంస్థల నుండి విద్యార్థినిలకు ఆహ్వానం పలుకుతోందని కొత్తగూడెం మహిళా జూనియర్ కళాశాల & మహిళా డిగ్రీ & పీజీ కళాశాల ప్రవేశాలు ప్రారంభం అయ్యాయని ఆయా కళాశాల బాధ్యులు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడపబడుతున్న మహిళా జూనియర్ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల, మరియు పీజీ కళాశాల కొత్తగూడెం విద్యా ప్రాంగణాలు, ఉత్తమ వసతులు మరియు అర్హత కలిగిన అధ్యాపకులతో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కొనసాగుతున్నాయి. డా. ఏ. దేవికా హెచ్ఓడి కంప్యూటర్ సైన్స్, కె. ఆషా జ్యోతి, లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్, మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెం,టి.నాగమ్మ లెక్చరర్ జూనియర్ మహిళా కళాశాల కొత్తగూడెం సెక్టార్ 3 స్కూల్ 8 ఇంక్లైన్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో సింగరేణి సంస్థ లోని విద్యా విధానం వసతులు తదితర వివరాలను తెలియజేశారు.సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బలరాం, ఐఆర్ఎస్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవ,కృషి, సహకారంతో ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ గుండా శ్రీనివాస్ సారథ్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. చింతా శారద మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.సంధ్య రాణి ప్రత్యక్ష పర్యవేక్షణలో సుశిక్షితులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యని విద్యార్థినులకు ప్రయోజనక రంగా మార్చడంలో కంప్యూటర్ నాలెడ్జి ఆధారిత కోర్సులు ఎంతో ఉపయోగకరమని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి కోర్సుల ద్వారా విద్యార్థినుల్లో మెరుగైన విశ్లేషణాత్మక ధోరణుల పెంపుతో పాటుగా అనేక రంగాల్లో పలు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. అలాగే చైర్మన్ ప్రోద్బలంతో యునివర్శిటీ సెలబస్ కు సంభందం లేకుండా ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల కమ్యూనికేషన్ స్కిల్ మెరుగౌతాయని వారు అన్నారు. సింగరేణి విద్యా సంస్థలో చేరేవారు దోస్త్ ఆప్ ద్వారా సింగరేణి కళాశాలను ఎన్నుకొని మీ యొక్క పిల్లల ఉజ్వల భావిషత్తుకు బంగారు బాటలు వేయాలని వారు అన్నారు. అలాగే ఈ సంవత్సరం నుండి జూనియర్ కళాశాలలో నీట్, జె.ఇ,ఇ మేయిన్స్ సంబంధిత కోచింగ్ లను కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణి



**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయ్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 23 :** సీఎం రిలీఫ్ పండు చెక్కులు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ లు అన్నారు,ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ పండు సుమారు 65 వేల రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ లు కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ మాట్లాడుతూ వివిధ ఆసుపత్రులలో ఆపరేషన్ చేసుకున్న వారు డిశ్చార్జి అయ్యేటప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం బిల్లులు ఇవ్వాలని కచ్చితంగా అడిగి తీసుకుని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫైలు ఇచ్చినట్లయితే వారికి సి ఎం రిలీఫ్ పండు చెక్కులు ఇప్పించడం జరుగుతుందని వారు తెలిపారు ,ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు నిమ్మ మల్లారెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎస్ఐని

# సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23 :** రామగిరి మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై టి శ్రీనివాస్ ని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేసిన చంద్రకుమార్ రామగుండం కు వెళ్ళగా ఆయన స్థానంలో శ్రీనివాస్ రామగిరి పోలీస్ స్టేషన్కు రావడం జరిగింది. దీంతో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం బాబు రాయమల్లు నరేష్ రాజసం తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత డాక్టర్ సత్యనారాయణ

# స్వామికి ఘనంగా సన్మానం




**చురకలు పరతినిది ఎల్లారెడ్డి పేట జూన్ 23 :** ఇటీవల సుమ టీవీ ఛానల్ ప్రదానం చేసిన అవార్డు కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యనారాయణ స్వామి అవార్డును అందుకున్న సందర్భంగా మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు సోమవారం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ తో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, షేక్ గౌస్, గుండాడి రాంరెడ్డి, బండారి బాల్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, మందాటి రాము తదితరులు పాల్గొన్నారు.